
రాధాస్వామి

రాధాస్వామీ దయాల్ కీ దయా రామ్ సతగురు శరణం ఓం



# దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌వర్మన్

మహారాజ్ ప్రియశిష్యుడు, ప్రేమావతారుడు, గురుశరణాగతుడు

'ప్రేమ దయాల్'

## ఆచార్య ప్రేమానందరాయ్ మహారాజ్

వారణాసి

దివ్య స్మృతికి

ఈ కృతి

అవతరణ: 22-11-1918

**అంకితం**

పరమపదప్రాప్తి: 3-7-2009

రాధాస్వామి

పరమసంత్ పరమదయాల్ సంత్ సద్గురు వక్త్ పండిత్

# ఫకీర్‌చంద్ జీ మహారాజ్

# సత్సంగ సుధ

## 12వ భాగం

# సృష్టి రహస్యం



ప్రోత్సాహకులు

దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివమంగళ్‌సింగ్ మహారాజ్

అనువాదం, సమర్పణ: జ్యోతిరాణి

రాధాస్వామి

# పరమదయాల్ పరమసంత్ పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్

# సత్సంగ సుధ

12 వ భాగం

## సృష్టి రహస్యం

మూలం: రచనా కా భేద్

శివ్-జూన్ 1969

అనువాదం

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

**దయాల్ ఆనందరావు మహారాజ్**

**దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్**

ప్రకాశకులు

**జ్యోతి పబ్లికేషన్స్**

రాధాస్వామి పరమదయాల్ నివాస్

11-6-254, పోచమ్మబాగ్, సరూర్‌నగర్, హైద్రాబాద్-500 035

సెల్: 9951035235, 9848359912



పరమసంత్ పరమదయాల్ పండిత్
ఫకీర్ చంద్ జీ మహారాజ్

గురుబ్రహ్మ గురువిష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః

# శబ్దం

అవగతి పారన్ పావే కోయీ ।
అవిగతి నామ పురుష కో కహియే,
అగమ అగోచర బాసా ।
తా కో భేద్ సంత్ కోయి జానే,
జాకీ సురత్ సమోయీ ॥1॥

అవిగతి అచ్ఛర్ జగ్ సే న్యారా,
జిభ్యా కహా న జాయీ ।
వేద కతేబ్ పార్ నహీఁ పావే,
భూలి రహే నర్ లోయీ ॥2॥

అవిగతి పురుష చరాచర్ వ్యాపే,
భేదన్ పావే కోయీ ।
చార్ వేద్ మే బ్రహ్మ భూలే,
ఆది నామ నహీఁ పాయీ ॥3॥

అవిగతి నామ్ కీ అద్భుత్ మహిమా,
సురతి నిరతి సే పాయీ ।
దాస్ కబీర్ అమర్ పుర్ బానీ,
హంసా లోక్ పఠాయీ ॥4॥

# భూమిక

ప్రపంచాన్ని చూశాను. దీనిని నిర్మించేదెవరనే ఆలోచన కలిగింది. దీనిని ఎవరు నిర్మించారు? ఎందుకు నిర్మించారు? ఇలా నిర్మించడానికి గల ఉద్దేశ్యం ఏమిటి? వంటి సందేహాలతో సమస్త జీవితం గడిచిపోయింది. ఎందరెందరో మహాపురుషులు వారి వారి అన్వేషణా పరిణామాలను తమకు అర్థమైన విధంగా రాశారు. నేను వాటిని చదివాను. వారు చూపిన మార్గంలో నడిచాను. కానీ నా చిత్తం స్వేచ్ఛకు, సత్యానికే పూజారి గనుక నేను వారితో కలవలేదు. ఎందుకంటే ప్రతి మహాపురుషుడు ఇతరులను విమర్శించి తన మాటే సత్యమన్నాడు. నేను ప్రతి వస్తువునూ స్వయంగా చూసి, తెలుసుకొని, గుర్తించగోరేవాడిని. నా అనుభవాలను చెప్పిపోతానని ప్రతిజ్ఞ చేశాను. దాతా దయాల్ దయ చూపి నాకు గురుపదవిని ఇచ్చి నా అనుభవాలను వర్ణించే అవకాశం కలిగించాడు. కనుక ఈ సృష్టి అనగా జీవనంలోని విభిన్న స్థితులు, జాగరూకతలు, చైతన్యములపై నా నిజ అనుభవ ఆధారంలో గత 30-35 సంవత్సరాల నుండి పనిచేస్తూ వస్తున్నాను. ఈ పుస్తకంలో నేను సృష్టి విషయం వర్ణించాను కనుక ఈ పుస్తకం పేరు కూడా 'సృష్టి రహస్యం' అని పెట్టి నా కర్మను పూర్తి చేస్తున్నాను. దీనివలన నా వలె ఈ అన్వేషణలో ఉన్నవారికి కొంత రహస్యం తెలియాలని, శాంతి లభించాలని కోరుకుంటున్నాను. ఓ ధార్మిక జగతికి చెందిన జనులారా! నేను నా వంటి అన్వేషకుల హితైషినై పనిచేశాను. నా సాహిత్య పాఠకులారా! మీరు స్వయంగా అంచనా వేయండి. గమనించండి-ఏ సంప్రదాయానికి చెందిన గురువైనా, ఏ పంథ అయినా మీకు ఈ సృష్టి చక్రం నుండి బయటపడేసి, శాంతినివ్వడానికి ఇంత సత్యసంధతతో, స్పష్టతతో పనిచేశారా? ఎవరూ చేయలేదనే నా భావన, అందరూ మిమ్మల్ని ఏదో ఒక మతం, పంథ, లేదా ఎవరో ఒక వ్యక్తితో బంధించే ప్రయత్నం చేశారు. బంధవిముక్తులను చేసే ప్రయత్నం చేయలేదు. తామే బంధింపబడి ఉన్నవారు మిమ్మల్నెలా స్వతంత్రులను చేస్తారు?

***బంధుయే కో బంధువా మిలా, ఛూటే కౌన్ ఉపాయ్ ।***
***కర్ సత్సంగ్ నిర్బంధ్ కా, పల్ మే లేయ్ ఛుడాయ్ ॥***

ఈ నా పని భవిష్యత్తులో మానవ జాతికి పథ ప్రదర్శన చేస్తుందని నాకు పూర్తిగా విశ్వాసం ఉంది.



# కానుక

నేనీ పుస్తకాన్ని వర్తమాన రాధాస్వామి మతం వారికి, ఇతర సంతులు, గురువులై పని చేసేవారికి, ఇతర పదాలలో చెప్పాలంటే ఈ సృష్టిలో దుఃఖితులయ్యే జీవులకు సుఖంగా ఉండడానికి అవసరమైన ఉపదేశమిచ్చే వారి చరణ కమలాలకు కానుక చేస్తున్నాను. నాకు ఏ విషయం గురించీ పట్టుదల లేదు. నా జీవితం అన్వేషణలో గడిచింది. నా అనుభవం తప్పుకావచ్చేమోగానీ నా నడవడి తప్పుకాదు. నా నిజాయితీలో లోపం లేదు. నేను ప్రజలను ఏ సంప్రదాయంలోనో, పంథలోనో చేర్చాలనుకోను. కేవలం సత్యమైన జ్ఞానం – సత్యమైన రహస్యం వైపు అందరి ధ్యాస మళ్ళించాలని ప్రయత్నిస్తాను. ఇదే రాధాస్వామి మతం. ఇదే కబీర్ మతం, ఇదే నానక్ మతం. ఇదే ఋషి మతం. రహస్యం చెప్పి బుద్ధి, జ్ఞానం ఇస్తాయి. ఎవరి జ్ఞానమైనా పెరిగిందా? విస్తృతి చెందిందా? మనిషి ఏమిటి? ఎలా ఏర్పడ్డాడు? ఎందుకు ఏర్పడ్డాడు మొదలైనవి తెలిశాయా?

స్వామీజీ అంటారు.

*గురు నే దీనా భేద్ అగమ్ కా । సురత్ చలీ తజ్ దేశ్ భరమ్ కా ॥*
*భట్‌కన్ ఛూటా ధైరో హరమ్ కా । సంశయ్ భాగా జనమ్ మరణ్ కా ॥*

**- ఫకీర్**

# సృష్టి రహస్యం

## సృష్టిని విరచించే వారెవరు?

(ప్రవచనం - మానవతా మందిరం, హోషియార్ పుర్, 19-11-1968)

ఈ శబ్దం చదవబడింది:-

*తేరి స్తుతి హిత్ చిత్ సే గాఁవూఁ, ధన ధన ధన ధన రాధాస్వామి ।*
*తేరే ధ్యాన్ మే హియ జియ ఉమగావూఁ ధన ధన ధన ధన రాధాస్వామి ॥*

*గురు రూప మే ప్రగట్ హువా జగ్ మే, జీవోఁ కో చితాకె కియా మగ్ మే।*
*హై వినయ తెరా దర్శన్ పావూఁ, ధన ధన ధన ధన రాధాస్వామి॥*

*మంగళమయ మంగళ్ కీ ఖానీ, మంగళ స్వరూప మంగళదానీ ।*
*క్షణ ప్రతిక్షణ మై తుఝ్ కో ధ్యావూఁ, ధన ధన ధన ధన రాధాస్వామి ॥*

*తూ సబ్ మే హై సబ్ సే న్యారా, తేరా రూప్ లగే అతిహీ ప్యారా ।*
*తేరా చరణ ఛోడ్ నహీఁ కహీఁ జావూఁ, ధన ధన ధన ధన రాధాస్వామి ॥*

*తూ నిసదిన్ మేరే మన్ మే బసే, అబ మన్ నహీఁ మాయా మోహ ఫఁసే ।*
*రాధాస్వామి నామ జప హర్షావుఁ, ధన ధన ధన ధన రాధాస్వామి ॥*

ఈ శబ్దంలో "**జీవోఁకో చితాకె కియా మగ్ మే** " అని ఉంది. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. చిన్నప్పుడే పరమాత్ముని అన్వేషించాలనే సంకల్పం కలిగింది. దానితో పాటే మనకు దృష్టి గోచరమవుతున్న సృష్టిని ఎవరు రూపొందించారు? అనే ఆలోచనా పెరిగింది. దాంతో పాటే అంతరంలో నాలుగు ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి.

1. ఈ జగత్తును ఎవరు సృష్టించారు?
2. ఈ జగత్తును ఎందుకు సృష్టించారు?
3. సృష్టి ఎలా నిర్మింపబడింది?
4. జగత్తును సృష్టించటం వల్ల ఉపయోగం ఏమిటి?

ఇప్పుడు చదివిన శబ్ద్‌లో ఆ సద్గురుని స్తుతించడం జరిగింది. అందులో రాశారు....

*"జీవోం కో చితా కే కియా మగ్ మే"*

రాధాస్వామి మతగురువులు జీవులను జాగృతపరిచి మార్గంలో నడిపిస్తారు. ఈ ప్రశ్నలను పరిష్కరించడానికి ఈ మార్గంలోకి వచ్చాను. ఈ సృష్టిని నిర్మించినదెవరు, ఎందుకు నిర్మించారు? ఎవరు నిర్మించారు? దీనిని నిర్మించినందుకు ఉపయోగం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం నీకు తెలిసిందా అని నా ఆత్మను ప్రశ్నించుకుంటూ ఉంటాను.

నా జీవనంలో నా అనుభవంలోకి వచ్చిన అంశాలను చెబుతానని శపథం చేశాను. కానీ నా అనుభవాలే సరైనవని వాదించను. నా అనుభవాలే రాధాస్వామి దయాలుని వాణితో ఏకీభవిస్తాయి కనుక రాధాస్వామి దయాలుని వాణిని సత్యమని నమ్మడానికి వివశుడినయ్యాను. నేను చేరిన స్థానం వద్ద కలిగిన అనుభవం గురించి స్వామీజీ మహారాజ్, కబీర్ సాహబ్, దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్‌లు కేవలం సంకేతాలు చేశారు. కాని స్పష్టంగా వివరించి చెప్పలేదు.

ఇప్పుడు మొదటి ప్రశ్నేమిటంటే ఈ సృష్టిని విరచించిన దెవరు? ఈ సృష్టిని నిర్మించిన పురుషునికి దేహం ఉంది. మనసూ ఉంది. ఆయనకు ఆత్మకూడా ఉందని నమ్మడానికి నా అనుభవం నన్ను వివశుడిని చేసింది. నమ్మక తప్పని పరిస్థితిని కల్పించింది. ఆయన తన సంకల్పంతో, ఇచ్ఛతో సృష్టిని విరచించాడు. ఇందుకు నా దగ్గర ఒకే ఒక ఋజువు ఉంది. కొందరు సత్సంగీయులు తమ సంకల్పంతో, కోరికతో జాగ్రదవస్థలోనో, స్వప్నంలోనో, సమాధి స్థితిలోనో నన్ను రూపొందించుకుంటారు. నా రూపాన్ని ఏర్పర్చుకుంటారు. అప్పుడు నా రూపం వారి అంతరంలో సాక్షాత్కరిస్తుంది. లేదా జాగ్రదవస్థలో వారి ఎదుట నిలబడి మాట్లాడుతుంది. కొందరికి వారి రోగాలకు-వ్యాధులకు ఔషధాలను చెబుతుంది. మరికొందరి పైన పడిన రాయిని పక్కకు జరిపి వారిని వెలికి తీస్తుంది. ఇంకొందరికి పరీక్షలు రాస్తుంది. మరికొందరిని చనిపోయేటప్పుడు తీసుకు వెళ్తుంది. ఇవన్నీ నేనే చేస్తున్నట్లుగా ఆయా సత్సంగీయులు విశ్వసిస్తారు. కానీ ఈ సంఘటనల గురించి నాకేమీ తెలియదు. వారికి ఎవరు ఎప్పుడు ఇలా సహాయమందించారో అంతకంటే తెలియదు. వీటిని బట్టి నేనొక నిశ్చయానికి వచ్చాను. ఈ సృష్టిని నిర్మించిన మహాపురుషుడు ఎవరో ఉన్నాడు. ఆయన సంకల్పం లేక కోరిక వలన సృష్టి రూపొందించబడుతుంది. ఇదే నా దగ్గరున్న ఋజువు.

ఈ సృష్టిని ఎవరు నిర్మించారనే అంశాన్ని దృఢపరిచేటందుకు దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ వర్మన్ మహారాజ్ రాసిన పంక్తులు నన్ను మార్తంలో వేశాయి.

ఆయన రాశారు.

*"జీవోంకో చితాకె కియా మగ్ మే"*

ఈ మార్గమును ఏర్పరచడానికి గురుపదవిని ఇచ్చారు. పండిత్ దిలారామ్‌గారు డి.ఏ.వి. కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. మానవతా మందిరంలో ఆదివారం నాటి సత్సంగంలో ఆయనొక విషయాన్ని ప్రస్తావించారు. అస్తిత్వం కూడా ఒక ఎనర్జీ అనగా శక్తి అని సైన్స్ ఋజువు చేస్తున్నదని ఆయన అన్నారు. అస్తిత్వంలో 31 రకాల శక్తులున్నాయట. సైన్స్ ఇంతవరకు ఎదిగింది. ఈ కాలంలో ఏ వస్తువు గురించైనా అన్వేషణ చేస్తే ప్రతి శాస్త్రవేత్త బాహ్య స్థూల పదార్థాన్ని ఎదుట పెట్టుకుని అన్వేషిస్తాడు. స్థూల జగత్తును చూపించగల స్థాయివరకు శక్తి సమకూర్చుకుంది సైన్స్. స్థూల జగత్తులో కళ్ళతో చూడగల సూర్యుడు, చంద్రుడు, తారాగణముల అన్వేషణను ప్రస్తుతం విజ్ఞాన శాస్త్రం చేస్తున్నది. చేయగలుగుతున్నది. ఈ స్థూల విరాట్పురుషుడైన భగవంతుని శారీరికస్థితి విశ్లేషణ సైన్స్ శాస్త్రవేత్తల దగ్గరుంది గాని ఏ వస్తువు వాసనా-ఇచ్ఛ ఈ స్థూల జగత్తును రూపొందిస్తుందో దానికి సమాధానం సైన్స్ శాస్త్రవేత్తలకో, ఇతరులకో తెలియదు. మరి అది వారికెప్పుడు తెలుస్తుంది? మనిషి ఆ వాసన, కోరిక, ఇచ్ఛ లేదా సంకల్పం లేక సూక్ష్మ ప్రకృతి (దీనినే సంతులు అక్షరమంటారు) తమ మెదడు అనే ప్రయోగశాలలోకి తెచ్చి విశ్లేషణ చేయగలుగుతారు. లేకుంటే మనిషి ఆ అసలైన కర్తను తెలుసుకోజాలడు. ఈ అన్వేషణ కేవలం సంతులే జరిపారు. ఎలా? శరీర ప్రకృతి, ఆ ప్రకృతికి సంబంధించిన తొలిశక్తికి సంతులు త్రికుటి అని పేరు పెట్టారు. మనిషి ఓం ప్రణవంలను దాటి వెళ్ళనంతవరకు అతడికి భగవంతుడు సృష్టికర్త యొక్క జ్ఞానం కలగజాలదు. సృష్టిని విరచించే వారొకరున్నారని నాకు నమ్మకం కలిగింది. అతడెవరు? ఏమిటి? ఎలా ప్రపంచాన్ని సృష్టించాడు? వంటి అంశాలపై నాకు నమ్మకం ఎలా కలిగింది?

అజపాజపంచేస్తూ స్థూల ప్రకృతి జ్ఞానం మరిచాను. ఇంకేమవుతుంది? మనసులో సంకల్ప వికల్పాలు చెలరేగుతాయి. జాగ్రదవస్థలో, స్వప్నావస్థలో, సమాధి-సుషుప్తి స్థితిలో కూడా చెలరేగుతాయి. అవి అలా ఎందుకు చెలరేగుతాయని ఆలోచిస్తాను. ఏమైనా చదవటం వలన, వినటం వలన మెదడుపై కొన్ని చిత్రాల

నమూనాలు ముద్రింపబడతాయి. ఏరకమైన సంస్కారాలు, రేడియేషన్, బాహ్యప్రభావాలు మేధస్సుపై పడితే వాటి ప్రభావం పని చేస్తుంది. ప్రకాశం ఎదుట సినిమా తెరపైన ప్రతివస్తువు ఎలా కనిపిస్తుందో, ధ్వని కూడా ఎలా వినిపిస్తుందో అదే విధంగా మన మనసులో ఉత్పన్నమయ్యే సమస్త విచారాలు నిజానికి అసలైన వస్తువులు కావు. అవి ఛాయ మాత్రమే! గురుపదవిపైకి వచ్చిన తరువాతే నాకీ విషయం తెలిసింది. ఆలోచనా విచారాలు, భావాలు, సంస్కారాలు మనిషి మెదడులో రూపాన్ని ఏర్పరుస్తాయి. ఆ సంస్కారాలు, ఆలోచనా విచారాలు, ఊహాలు, రూపాలు.... వీటన్నిటినీ సత్యమని నమ్మే మనిషి మానసికజగత్తు దాని ప్రకారమే రూపొందుతుంది. దాని ననుసరించే అతడు సుఖదుఃఖాలు, సఫలత–అసఫలతలను చూస్తాడు. హిందూ శాస్త్రం దానిని మాయ అంటుంది. ఈ దృశ్యాలను సత్ అని విశ్వసించే మనిషి మాయాగ్రస్తుడై ప్రపంచంలోని సుఖదుఃఖాల చిక్కుల్లో చిక్కుకుంటాడు. మనిషికి తన మాయే ప్రపంచం. ఈ ప్రపంచాన్ని సృష్టించిన మహాపురుషుడు దానిని తన మాయతో సృష్టించాడు. మనిషి స్వప్నంవలె తన సంకల్ప ప్రపంచాన్ని సత్‌గా భావించి సుఖదుఃఖాలు అనుభవిస్తాడు.

ఈ సృష్టిని నిర్మించినవాడిని సంతుల కాలపురుషుడన్నారు. సామాన్యులు అయన్ని భగవంతుడన్నారు.ఆయనకు కూడా మనకు కలిగినట్లే తన మాయవలన సుఖదుః ఖాలు కలుగుతాయి. ఇందుకు ఋజువు హిందూశాస్త్రంలో వుంది. ఒకవేళ ఆయనకు సుఖదుఃఖాలు కలగకపోతే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఇంకా ఇతర అవతారపురుషులు ప్రపంచంలోకి ఎందుకొస్తారు? లోకంలో అధర్మం ప్రబలినప్పుడు భగవంతుడు అవతరిస్తాడు. ధర్మానికి హాని కలిగినప్పుడే అవతరిస్తానని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడు. ధర్మానికి హాని కలిగినప్పటి దుఃఖం ఆయనను కూడా బాధించింది కనుకనే వచ్చాడు. సంతులు దీనిని కాలచక్రం అంటారు. కింది శబ్దంలో దాతాదయాల్‌జీ నాకిలా బోధించారు.

## హిండోలా (ఊయల)

కాల్ చక్ర్ హై సహజ హిండోలా, ఝూలే అచరజ్ న్యారా ।
సబ్ కోయి ఝూలే ఝూలా చఢ్‌కర్, కాల్ ఝులావన్ హారా ॥1॥

చంద్ర సూర్ దోవు గగన్ మే ఝూలే, ఝూలే నవ లఖ తారే ।
జీవ జంతు పృథ్వీ మే ఝూలే, నర పశు సకల్ విచారే ॥2॥

రాజా ఝూలా రాణీ ఝూలీ, అవుర్ ప్రజా సముదాయీ ।
బ్రహ్మా విష్ణు మహేశ్వర్ ఝూలే, ఝూలీ సబి దునియాయీ ॥3॥

లక్ష్మి ఝూలీ దుర్గా ఝూలీ, గాయత్రీ మహారాణీ ।
దేవా ఝూలే దేవీ ఝూలీ, నభ్ థల్ అగ్ని పానీ ॥4॥

కాల్ భీ ఝూలా అపనే ఝూలా, సృష్టి ప్రళయకర్ ప్యారే ।
వహ భీ బచా న చక్ర సే అపనే, ఝూలా ఝూలే సారే ॥5॥

చఢీ పేంగ్ తబ ఊంచే ఆయే, ఉతరీ నీచే రహారే ।
కభీ మిలే తో జమ ఘట్ దేఖీ, బిఛుడ్ కే హోగయే న్యారే ॥6॥

ఏక్ దిశా మే నిత్ జో బర్‌తే, కోయీ నజర్ న ఆతా ।
పీర్ పైగంబర్ కుతుబ్ అవులియా, ఋషి ముని బన్ నహిం పాయా ॥7॥

పానీ భయా భాప్ కీ సూరత్, ధాయా గిరి కైలాసా।
బరఫ్ బనా ధారా బహ నిక్‌లీ, నీచే కియా నివాసా ॥8॥

నీచే భీ రహనే నహిం పాయా, ఫిర్ ఊంచే కీ ఆశా ।
హమ్ తో దేఖే ఖులీ దృష్టిసే, అచరజ్ అజబ తమాషా ॥9॥

లకడ్ జల్‌కర్ కోయలా హోగయీ, కోయలా రాఖ్ అవుర్ మాటీ ।
మాటీ మాటీ మే నహిం రహరీ, బనీ కార్ అవుర్ లారీ ॥10॥

విష్ఠా అన్న అన్న భయా విష్ఠా, సోయీ సబకోయి ఖావేః।
యహ ప్రపంచ్ హై అద్భుత్ న్యారా, బిర్లా కోయి లఖ్ పావే ॥11॥

జాగృత్ స్వప్న సుషుప్తి లీలా, కభీ ఐసీ కభీ వైసీ ।
యహ సబ్ కాల్ బలీ కీ మాయా, కభీ జైసీ కభీ తైసీ ॥12॥

పండిత్ కభీ అనాడీ హోతే, కభీ అజ్ఞానీ జ్ఞానీ ।
కభీ జడ్ మిల్ జుల్ చేతన్ రహరే, కభీ చేతన్ జడ్ జానీ ॥13॥

సముఝుత్ బనే కథన్ నహిం ఆవే, మన్ బానీ అల్‌సానీ ।
కోయీ కైసే సమ్‌ఝావే కిస్‌కో, సమఝే కోయీ గురు జ్ఞానీ ॥14॥

ఏక్ దశా మే కోయీ న బరతే, కభీ బైరా కభీ దౌడా ।
కభీ థకా కభీ సోయా లేటా, కాల్ చక్ర్ అతి చౌడా ॥15॥

ఝూలే కీ హైఁ విచిత్ర కహానీ, కథా వార్తా న్యారీ ।
నర్ కో హమ్ సమఝావన్ ఆయే, సునే న బాత్ హమారీ ॥16 ॥

దుఃఖ్ సుఖ్ దుఃఖ్ సుఖ్ ద్వంద్వ సే ప్యార్ బఢాయా ।
ద్వంద భావ్ సే జగత్ రచాయా, ద్వంద్ కే ఫాఁస్ ఫఁసాయా ॥17॥

మన్ బుద్ధీ అవుర్ చిత్ హంకారా, సో ఝూలే కీ రసరా ।
దోలడ్ త్రయలడ్ చౌలడ్ బన్ ఆయీ, జీవ నిబల్ కో జకడీ ॥18॥

జకడే మాయాకే ఫందే మే, రోవే అవుర్ చిల్లాయే ।
శోర్ మచాయే బహు చిల్లాయే, ఛూటన్ బిధి నహిఁ పాయే ॥19॥

తబ 'దయాల్' కో దాయా లాగీ, సంత్ రూప ధర్ ఆయా ।
రాధాస్వామీ అచల్ ముకామీ, శాలిగ్రామ్ కహాయా ॥20 ॥

నర శరీర్ మే ప్రగటా ఆకర్, జీవన్ బహుత్ చేతాయా ।
జో కోయి జీవ శరన్ మే ఆయా, అపనా కర్ అపనాయా ॥21॥

సున్ ఫకీర్ యహ గురు ఉపదేశా, మై భీ తుఝే సునావూఁ ।
బాత్ జో మేరీ మన్ సే మానే, ఇస్ ఝూలే సే బచావూఁ ॥22॥

ఖేల్ ఖిలావూఁ సుగమ్ సహారా సురత్ శబ్ద మత్ గావూఁ ।
కాల్ హిండోలే సే తూ బాచే, విధి విచిత్ర సమఝావూఁ ॥ 23 ॥

కర్ సత్‌సంగ్ వివేక్ సే గురు కా, గురు దయాల్ హిత్‌కారీ ।
సాధూ బన్‌కర్ సాధ్ లే యుక, జా ఝూలే సే పారీ ॥24॥

నర్ శరీర్ సుర్ దుర్లభ్ పాయా, సత్ సంగత్ మే ఆయా ।
తేరా దాఁవ్ పడాహై పూరా సోచ్ సమఝ్ తజ్ మాయా ॥ 25 ॥

అబ్ కీ చూకే మౌజ్ న ఐసీ, త్యాగ్ కాల్ కీ ఆసా ।
ఆజ్ కా సాధన్ ఆజ హి కల్ లే, కర్ కో హోగా ఉదాసా ॥26॥

బార్ బార్ నహిఁ అవసర్ ప్రానీ, కాల్ మహాదుఃఖ్ దాయీ ।
జో కోయీ కరే కాల్ కీ ఆసా, సో పీఛే పఛితాయీ ॥27॥

రాధాస్వామీ దయా కే సాగర్, తేరే కారన్ ఆయే ।
సీస్ చరన్ మే ఉన్‌కే ఝుకాకర్ అపనా కాజ్ బనాయే ॥28॥

రాధాస్వామీ రాధాస్వామీ, రాధాస్వామీ గానా ।
మన్ బచ్ కర్మ్ సే భక్తి కమానా, ఝూలే బాహర్ ఆనా ॥29॥

ఈ సృష్టిని రూపొందించిన వారి ప్రమాణం ఇది. వారు ఎవరు? ఎవరో కాదు. అది ఒక ఎనర్జీ లేక శక్తి. దీనిలోనుండి సంకల్పం పుడుతుంది. లేదా ఇచ్ఛ, వాసనా పుడుతుంది. దీనికి రుజువు నా అనుభవాలు. ఇంకా కొందరు సత్సంగీయుల అనుభవాలు నాకు విశ్వాసం కలిగించాయి. ఏమని? ఈ ప్రపంచాన్ని సృష్టించిన వారికి దేహం ఉంది. మనసు ఉంది. ఆత్మకూడా ఉంది. స్థూల తత్వానికి (జడపదార్థం) సంతులు క్షరమని పేరు పెట్టారు. సూక్ష్మ పదార్థం లేక తత్వానికి అక్షరమని, సృష్టించే కారణతత్వానికి నిరక్షరమని పేరు పెట్టారు. ప్రపంచాన్ని ఉత్పన్నం చేసే వారెవరో తెలుసుకోవాలని నేను బయల్దేరాను. ఈ రహస్యాన్ని విప్పి చెప్పడానికి, నాకు బోధపడడానికి, నా సమస్య పరిష్కరింపబడటానికి దాతాదయాల్ నామదానమిచ్చారు. స్మరణ, ధ్యానం, భజన చేయటంతో పాటే సత్పురుషుని సత్సంగం వినమని ఆదేశించారు. కానీ నాకు సత్పురుషులు మీరేనని రుజువైంది. ఎందుకంటే మీరు మీ అనుభవాలను సత్యసంధతతో నాకు చెప్పారు. మీ సత్యసంధత వలన ఇక నేనిప్పుడు ఏ సత్పురుషుని అన్వేషించాలో తెలిసిపోయింది. ఈ మహాత్ములు సత్పురుషులుగా ఋజువు కాలేదు. ఎందుకంటే నేటివరకు ఏ మహాత్ముడూ స్పష్టంగా వివరించి చెప్పలేదు. కనుక నేను నిర్భయంగా చెబుతున్నాను. ఈనాటి వరకు వచ్చిన గురువులందరూ సైగలలో, అన్యాపదేశంగా చెప్పారు. సత్యత, యథార్థతల ఢంకా మోగించలేదు. వారు సత్పురుషులైతే తమ వరకే అయి ఉండొచ్చు. వాళ్ళు సత్పురుషులైనందున ప్రపంచానికి ప్రత్యేక లాభం ఏదీ కలగలేదు. ప్రపంచంలో నా వంటి పిచ్చితనం, వ్యామోహం కూడా ఎవరికీ రాలేదు. ప్రపంచాన్ని నిర్మించేదెవరని వెదకడానికి ఎవరు బయల్దేరారు గనుక? ఎవరు నిర్మించారు? ఎందుకు నిర్మించారు? దానికి నిర్మించడానికి గల ఉద్దేశ్యం ఏమిటి? అనే ఆలోచన ఎవరికి కలిగిందని? నేను సమాధి–ధ్యానస్థితిలో, జాగ్రదవస్థలో కొందరు అభ్యాసికులకు, నన్ను

ప్రేమించేవారికి వారి వారి అంతరంలోనో, ప్రత్యక్షంగానో సాక్షాత్కరిస్తూంటాను. కానీ అలా వెళ్ళింది నేను కాదు. వారి మేధస్సు పై ఎలాంటి చిత్రాలు పడి ఉంటే వాటినే వారు తమ అంతరంలో చూస్తారు. ప్రపంచాన్ని రూపొందించిన ఆ భగవంతుడిని వెదకడానికి వివశుడనయ్యాను. నేను నా అంతరంలో కూర్చున్నాను. త్రికుటిని దాటి వెళ్ళాను. నీడ-ప్రతిబింబం పడి ఉన్నదే చిత్రకూటం. దానికంటే లేదా త్రికుటి కంటే పైకి వెళ్ళాను. దారిలో కనిపించే నీడలు-ప్రతిబింబాలను పూర్తిగా సమాప్తమయ్యేవరకు వెళ్ళాను. ముమ్మందు శ్రేణులు స్థితులున్నాయి. ఒకటి శూన్యం-సున్న్ రెండవది మహా శూన్యం-మహా సున్న్. చిత్రకూట స్థానం పై పడి ఉన్న చిత్రాలు-ప్రతిబింబాలు అసలైనవి కావు నకలీవని రుజువైంది. ఇక దానికంటే ముందరికి వెళ్ళడానికి నేను దశమద్వారం-నిర్వికల్ప సమాధిస్థితిలోకి చేరవలసి వచ్చింది.

ఆ దశమద్వారంలో వెళ్ళి చేతనత్వాన్ని పెంచుకోని వ్యక్తి అనగా అతనికి ఈశ్వరుణ్ణి కలుసుకోవాలనే కోరిక లేకుంటే అతడు అందులోనే చిక్కుకుని నిమగ్నమవుతాడు. తన్మయస్థితిలో ఉన్న ఆ జిజ్ఞాసువుకు ఒకవేళ నిజమైన భగవంతుని కలుసుకోవాలనే సత్య అన్వేషణా కాంక్ష కలిగితే అతడిని సరైనమార్గంలో నడిపించగల సద్గురువు అవసరమవుతాడు. ఆ గురువు స్తుతే ప్రారంభంలో చేయబడింది.

*తేరీ స్తుతి హిత్ చిత్ సే గాఁవూఁ,*
*ధన ధన ధన ధన రాధాస్వామి*

కనుక బాహ్యగురువు యొక్క ఆవశ్యకత ఉంది. ఆయనేం చేస్తాడు?

*గురు రూపమే ప్రగట్ హువా జగ్ మే,*
*జీవోఁకో చితాకె కియా మగ్ మే*

నీ ఈ మహా సున్న్-మహాశూన్యస్థితి అక్షరం, సూక్ష్మ ప్రకృతి అని జీవులకు తెలియచెప్పే గురువుగారి స్తుతి చేయబడుతున్నది. ఈ మహాసున్న్-మహాశూన్య స్థితిలోకి చేరటంవలన నీకు ఆ భగవంతుడుని దర్శనం కాజాలదు. ఆయన ఇంకా ముందుకు ఉన్నాడు.

అందరికీ రాధాస్వామి

# కర్తా పురుషుడు-సృష్టి రచన

ప్రపంచాన్ని సృజించిన ఆ భగవంతుడు ఎవరు? ఏమిటి? ఎందుకు సృష్టించాడు? ఎలా సృష్టించాడు? ప్రపంచాన్ని సృష్టించడానికి కారణం, ఉద్దేశ్యం ఏమిటి? వంటి ఆలోచనలు మనిషి అంతరంలో చెలరేగుతూంటాయి. చాలామంది వీటిని గురించి ఆలోచించరు. వారి లోపల స్వాభావికంగానే ఒక విశ్వాసం కలుగుతుంది. ఆ విశ్వాసంతో వారు తమ బుద్ధి ననుసరించి ఆయన్ని స్తుతిస్తుంటారు. ఆయనను ప్రేమిస్తారు. గుణగానం చేస్తుంటారు. అలాంటివారిలో నేనొకడిని. ఆ భగవంతుడు ఇలా ఉంటాడు, మన అంతరంలో సాక్షాత్కరిస్తాడు లాంటి సంస్కారాలు, భిన్న విభిన్న మత సంప్రదాయాల విచారధారలు నాకు లభించాయి. ఆయనెవరు? ఏమిటి? ఎందుకీ ప్రపంచాన్ని రూపొందించాడు? అనే సందేహాలతోపాటు ఆయనెలా ఉంటాడో దర్శించుకోవాలని మనసు తహతహలాడేది. ఎందుకంటే ఇక్కడ నాకు సుఖదుఃఖాలు ఎదురయ్యాయి. సుఖదుఃఖాలు అనుభవించవలసి వచ్చింది. కనుక వాటినుండి తప్పించుకోవాలనే ఆలోచన వచ్చింది. సృష్టి కర్త మనను ఎందుకు సృష్టించాడు? కేవలం సుఖదుఃఖాలు అనుభవించడానికేనా? అనిపించింది. కర్మవశాత్తో లేక దైవేచ్ఛ ప్రకారమోగానీ ఆయనను అన్వేషించాలనే ఉత్కంఠ కలిగింది. హిందూ శాస్త్రాలు భగవంతుడు మానవరూపంలో వస్తాడని చెబుతున్నాయి. కనుక ఆయన్ని మానవరూపంలో చూడాలనే కోరిక నాకు కలిగింది.

1905 లో కనిపించిన ఒక దృశ్యం నన్ను దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌జీ చరణ సన్నిధిలోకి తీసుకువెళ్ళింది. ఆయన్ని అమితంగా ప్రేమించాను. ఆయన ఈశ్వరుని అసలు రూపాన్ని తెలుసుకోవడానికి నామదానమిచ్చాడు. ఈ గురుపదవిని ఇచ్చాడు. "గురుపదవిలో ఉన్నప్పుడు కలిగే అనుభవాలవలన నీకు ఆ భగవంతుని దర్శనం లభిస్తుంది. ఈ ప్రపంచాన్ని ఎందుకు సృష్టించాడు, ఎలా సృష్టించాడు, ఉద్దేశ్యమేమిటివంటి నీ ప్రశ్నలకు జవాబు లభిస్తుంది" అని చెప్పాడు.

నేనెవరి అంతరంలోకీ వెళ్ళననే ఒకే ఒక్క వాస్తవం, ఒకే ఒక్క ఊహ, ఆలోచన నాకు విశ్వాసాన్ని కలిగించింది. నా అంతరంలో కన్పించిన రూపాలు, వర్ణాలు, ఆలోచనా విచారాలు బాహ్యప్రభావాల వలన వచ్చాయి. చూడటం వలన, తాకటం వలన, వినటంవలన, చదవటంవలన నా చిత్రకూటం పై పడి ఉన్న ఆయా ప్రభావాల

ముద్రలే నా అంతరంలో నాకు సాక్షాత్కరించాయే తప్ప బయటినుండి ఎవరూ రాలేదనే వాస్తవం బోధపడింది. వాటిని వదిలి దశమద్వారానికి వచ్చాను. నిర్వికల్ప సమాధి వచ్చింది. ఇక తరువాత ప్రకాశాన్ని చూశాను. ఆ ప్రకాశమే నా అంతరంలోని నా ఆత్మ. బ్రహ్మాండంలో ఉన్నదే పిండంలో ఉంటుంది. ఈ ప్రపంచాన్ని సృష్టించేవాడు కర్తా పురుషుడని ఇలా అనుభవంలోకి వస్తుంది. ఆయన ఆత్మనే మనం పరమాత్మ అంటున్నాం. అదికూడా ప్రకాశ రూపంయొక్క ఒక మూలం, నేత్రం. మరి ఈ ప్రపంచాన్ని సృష్టించిన వారెవరు? ప్రకాశపు ఒక మహా భండారం. అందులో నుండే మాయ వెలువడుతుంది. విచారాలు వెలువడుతుంటాయి. ఇప్పుడిక ఆ ప్రకాశపు గుణం ఏమిటి? దానిగుణం వ్యాపింపచేయటం, సృష్టిని విరచించటం. ప్రపంచాన్ని సృష్టించిన వారు ఎందుకీ సృష్టి చేశారు. ఇది ఆయన స్వాభావిక గుణం. స్వాభావిక లక్షణం. ఎలాగైతే ప్రకాశించటం, వ్యాపించటం, సృష్టించటం సూర్యునిగుణమో అట్లాగే సృష్టిరచన చేయటం ఆ ఈశ్వరుని-పరమాత్ముని గుణం. మనం ఆయన అంశలం గనుక మన అంతరంలో కూడా ఇదే స్వభావం ఉంది. మనం మన మానసిక రచన చేస్తూ ఉంటాం. ఇదిగాక మన ప్రకాశరూప ఆత్మ యొక్క స్వాభావిక గుణం కారణంగా మన అంతరంలో, మానసిక జగత్తులో సంకల్పాలు పుడుతుంటాయి. మన శరీరంలోపల కోట్లాది కీటాణువులు, సూక్ష్మక్రిములు రక్తంలో, మలంలో, ఉమ్మిలో, మూత్రంలో పుడుతుంటాయి. ఇదే విధంగా ఆ ప్రపంచాన్ని ఉత్పన్నం చేసేవారి కోరిక లేదా గుణం వలన ఎక్కడైతే ఈ ఉత్పత్తి ప్రపంచానిదవుతుంటుందో అక్కడ దాని స్థూల శరీరంలో లేక విరాట్ పురుషునిలో ఈ (చార్‌ఖాన్ అనగా అండజ, జేరజ, సేదజ, ఉద్భిజములు) యొక్క రచన అవుతుంటుంది. రెండు ప్రశ్నలకు సమాధానం నాకు లభించింది.

సృష్టి రచన చేసే వాడు ఓ మహాపురుషుడు. ఆయనకు ఆత్మ ఉంది. మనసు కూడా ఉంది శాస్త్రాలు ఇతడిని హిరణ్యగర్భుడనీ, అవ్యాకృతుడనీ, విరాట్ అనీ అంటాయి. సృష్టి రచన చేయడం అతడిస్వాభావిక లక్షణం. మరి ఇక ఎందుకు సృష్టిని విరచిస్తాడు? మన లోపల సంతానేచ్ఛ, పెరిగే ఇచ్ఛ, ఉన్నతి కలగాలనే ఇచ్ఛ, ఇంకా ఇతర రకాల ఆశలు స్వాభావికంగానే ఉత్పన్నమవుతాయి. నీవు కోరుకోకున్నా ఏదో ఒకరకమైన ఆశ సదా ఉంటూనే ఉంటుంది. ఈ ఆశ పుట్టటం ఆనందం కోసమే! మనం మన సంతోషంకోసం పనులు చేసినట్లే ఆ పరమాత్మ ఈ సృష్టిని తన సంతోషం కోసం ఉత్పన్నం చేశాడు. కానీ నేను హిరణ్యగర్భ ప్రకాశంలో ఉంటాను. ఎందుకంటే ఈ

ప్రపంచంలో సృష్టించబడినదేదీ శాశ్వతంకాదనే వాస్తవం తెలిసిపోయింది. పుట్టే ప్రతి జీవి గిట్టక తప్పదు. జన్మించినవారు మరణించక తప్పదు. ఉత్పన్నమైనది నశించక తప్పదు. మన శరీరాన్ని చూస్తాం. ప్రపంచాన్ని చూస్తాం. ఈ ప్రపంచంలో మన సంతోషం కోసం సృష్టిస్తాం. రచనచేస్తాం. అది నిలకడగా ఉండజాలదు. ఈ సృష్టిరచనను, హిరణ్యగర్భ, అవ్యాకృత, విరాట్ పురుషుని, మన శారీరక జ్ఞానం, మానసిక సృష్టి రచనను, ప్రకాశాన్ని చూచే వస్తువు మన అంతరంలో ఉంది. అదెలాంటిది? ఏమిటది? చూసే వస్తువు ఒకటైతే చూడబడేది మరొక వస్తువు. ఏ వస్తువు ఈ సృష్టిరచనను చూస్తుందో లేక సాక్షి అయి ఉందో అది మనం. దానికి సంతులు సురత్ అని పేరు పెట్టారు. ఈ ప్రపంచం పరివర్తనకు లోనయ్యేదని మనిషి అనుభవం చేసుకున్నప్పుడు శారీరిక జ్ఞానం, మానసిక విచారాలు, ప్రకాశ ఆనందం అందుకుంటున్నా దానిలో స్థిరత్వం లేదు. అనగా మారుతుంటుంది. సురత్‌కు విసుగు పుట్టినపుడు అది శాశ్వత సుఖం ఉన్నచోటును, పరివర్తన రాని వస్తువును అన్వేషిస్తుంది. ఇక్కడ ఈ ఈశ్వరుని సృష్టిలో లేదా కర్తా పురుషుని ప్రపంచంలో శాశ్వత, సుఖం లేదు. కనుక మనం, మన సురత్ చిరస్థాయి సుఖం గల వస్తువు కోసం అన్వేషిస్తాం. సృష్టిని సృష్టించే ఈశ్వరుని ఆట ఆనందం పొందే శక్తి మరేదో ఉంది. దానిపేరే సురత్. రాధాస్వామి మతంలో ఉత్పత్తి ప్రళయముల వర్ణన ఉంది. రాధాస్వామి మతంలో ఈ అనుభవం ఆధారంగా ఈశ్వరుని సృష్టి రచన యొక్క జ్ఞానమును వేదాల జ్ఞానమన్నారు. ఇది శాశ్వత సుఖదాయి కాదనీ, కనుక ఈ వేద జ్ఞానం అసంపూర్ణమని ఈ త్రిగుణాత్మక జగత్తునుండి శాశ్వతంగా రక్షింపబడగోరే సురత్‌లకు మార్గం చూపించారు.



# ఈశ్వరుని రూపం

## వినతి

*వందనమ్ సత్ జ్ఞాన్ దాతా, వందనమ్ సత్ జ్ఞానమయ్ ।*
*వందనమ్ నిర్వాణ రాతా, వందనమ్ నిర్వాణ మయ్ ॥*

*భక్తి ముక్తి యోగయుక్తీ, ఆప్ కే ఆధీన సబ్ ।*
*ఆప్ హీ హై సింధు సద్గతి, జీవ జంతూ మీన సబ్ ॥ 2 ॥*

*ఆప్ గురు సత్‌గురు దయా, అవుర్ ప్రేమ కే భండార్ హై ।*
*ఆప్ కర్తా ధర్తా హై, కర్తార్ జగదాధార్ హై ॥3॥*

*రిద్ధి సిద్ధి శక్తి నవనిధి, హై చరణ మే ఆప్‌కే ।*
*బచ్‌గయా భవ దుఃఖ్ సే జో ఆయా శరణ మే ఆప్‌కే ॥4॥*

*భక్తి దీజే నామ్‌కీ, సత్‌నామ్ మే విశ్రామ్‌దే।*
*రాధాస్వామీ ఆపనా కీజే, రాధాస్వామీ ధామ్ దే ॥5॥*

ఈ శబ్దంలో "రాధాస్వామి ధామ్‌దే" "రాధాస్వామి ధామం ఇవ్వు" అంటూ గురువును ప్రార్థించటం జరిగింది. నేను నా చిన్ననాటినుండే ఈ ప్రపంచాన్ని సృష్టించిన ఆ ఈశ్వరుని దర్శించాలనుకునేవాడిని. దాతాదయాల్ లేదా రాధాస్వామి మతంవారు లేక సంత్‌లు ఈశ్వరుని భక్తిని చెప్పరు గానీ నామ భక్తిని బోధిస్తారు. ఇది కొత్త అంశం. ఈశ్వరుని పూజ లేదా సృష్టికర్త పూజ, ఆయన సేవ, ఆయన ప్రేమగురించి మతానుయాయులందరూ చెబుతారు. భగవంతుని కలుసుకోవాలనే భావనలో దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ చరణాలలోకి వెళ్ళాను. నాకు నేనుగా వెళ్ళలేదు. లాక్కుపోబడ్డాను. సంతులు నామ భక్తిని చెప్పారు. నామం ఏమిటి? మనం నోటితో పలికే రామ రామ, జై శ్రీకృష్ణ, వాహగురు, రాధాస్వామి లేదా నిజనామం వంటి వర్ణాత్మక నామం కాదు. ఇది నామం కాదు. అంతరంలో ధ్వనించే అనహదవాణి లేక శబ్ద బ్రహ్మమే అసలైన నామం. ఓ ప్రాపంచికులారా! నేను నా జీవనాన్ని ఈ నామ ప్రాప్తికోసం కోల్పోయాను. ఎందుకంటే నేను వివశుడిని. సత్యం ఏమిటో చూడాలనుకున్నాను. మొదట ఈశ్వరుని దర్శనం చేసుకోని మనిషి,

ఈ ప్రపంచాన్ని విరచించిన కర్తా పురుషుని తెలుసుకోని మనిషి నామమును ప్రాప్తించుకొనలేదు. స్వామీజీ మహారాజ్ ఈ మాటే చెప్పాడు.

*వేద బచన్ త్రయగుణ విషయ, తీన్‌లోక్ కీ నీత్ ।*
*చౌథే పద్ కీ హాల్ కో, వహక్యా జానే మీత్ ॥*

నేను పెద్ద మనిషి అని నిర్వచించిన ఆ సృష్టి కర్త ఏం చేస్తాడు? ఆయన త్రిగుణాత్మక జగతిని రచిస్తాడు. సృష్టిసాడు. ఆ ఈశ్వరుడు లేదా పరమాత్మ ఏమిటి? ఎలా సృష్టి రచన చేస్తాడో అనే జ్ఞానం లేనంత వరకు మనిషి పైకి వెళ్ళజాలడు. కనుక అన్నిటికంటే ముందు ఈ సృష్టిని ఉత్పన్నం చేసేవాడిని తెలుసుకోవటం, ఆయనను దర్శించుకోవటం అనివార్యం.

ప్రతి ధర్మావలంబి-మతానుయాయి తన గొప్పదనం నిరూపించుకోవడానికి ఇతరులను వక్రమార్గంలో విమర్శించటం జరిగింది. గతకాలం గడిచిపోయింది. ఇప్పుడు నవయుగం ఈ విభిన్న ప్రకారాల వర్ణనాశైలి భారత దేశవాసులను మత-ధార్మికరీత్యా విభజించింది. ప్రపంచాన్ని రూపొందించిన ఈశ్వరుణ్ణి నేనెలా తెలుసుకున్నానో, ఎలా దర్శించుకున్నానో మొదట్లో వర్ణించాను. ఆయన దర్శనం నాకు సద్గురు స్వరూపులైన సత్సంగీయులద్వారా లభించింది. చూడండి! కమాల్‌పుర్ (జిల్లా-కాన్‌పుర్) నివాసి అయిన ఓ మహిళ ఉంది. ఆమె చిన్ననాటినుండి గీత, భాగవతం, రామాయణం మొదలైన సంస్కారాల వలన ఏదో ఒకానొక వస్తువు అన్వేషణ చేసింది. ఈ అన్వేషణ క్రమంలోనే ఆమె బ్యాస్ సత్సంగాలకు వెళ్ళి మహాత్మా వృజలాల్ సత్సంగాలు వినేది. ఈమె అంతరంలో బాబా జైమల్‌సింగ్, బాబాసావన్‌సింగ్‌ల రూపాలు ప్రగటమయ్యాయి. "వ్యాస్ కు వచ్చెయ్. నీకు నామం లభిస్తుంది" అని వారు చెప్పారు. ఆమె వ్యాస్‌కు వెళ్ళింది. అక్కడ బాబాజీ దగ్గరున్న అనుచరులు ఈమెను తోసేశారు. ఈమె బాబాజీ దగ్గరికి వెళ్ళలేకపోయింది. నామం లభించలేదు. బాబాజీ తనను వ్యాస్‌కు రమ్మని చెప్పాడు. ఇక్కడెవరూ పట్టించుకోనే లేదు. ఏమిటి విషయం అని ఆలోచించిందామె. తరువాత వెనుదిరిగి వచ్చేసింది. నేను హోషియార్ పుర్ మోడల్ టౌన్‌లో సత్సంగం ఇచ్చాక ఎవరైనా ఏమైనా అడగాలనుకుంటే అడగండి అనే మాట నా నోటి నుండి వచ్చేసింది. ఈమె వచ్చి "బాబాజీ నామదానం ఇవ్వండి" అని అడిగింది. నేను ఇతర గురువులవలె నామదానమివ్వనని అని ఆ తరువాత, "బిడ్డా! రాధాస్వామి నామస్మరణ చేయి.

నన్ను ధ్యానించు" అన్నాను. ఆమె అంతరంలో నా ప్రకాశమయ రూపం ప్రగటమై అంతరంలో ఆమెను ఆవహింపచేసేది. పైకి నడిపించేది. అంతరంలో తనకు కనిపించే ఆ ప్రకాశమయ సుందరరూపం – ఈ బయటరూపం వేరువేరుగా వున్నాయి అని అడిగిందామె. "అమ్మా! నా అంతరంలో ప్రకటమయ్యే బాబా ఫకీర్ రూపం నీ ఆత్మయే" అని చెప్పాను.

ఇప్పుడు ఆలోచించండి. ఈమెలోపల బాబా జైమల్‌సింగ్, బాబా సావన్ సింగ్‌లు ప్రకటమయ్యాడు. ప్రస్తుత గురువు బాబా చరన్ సింగ్ కూడా ఈమెకు ధ్యానంలో ప్రగటమయ్యారు. నిజంగానే బాబా జయమల్‌సింగ్, బాబాసావన్ సింగ్‌లే అంతరాన సాక్షాత్కరిస్తే వ్యాస్‌కు పిలిచి నామం ఎందుకివ్వలేదు? దీనివలన రుజువవుతున్నదేమిటంటే ఇదంతా మనిషి యొక్క మనసు ఆట. ఇదంతా బాహ్యసంస్కారాలు, ప్రభావాల ఆట. విన్నందువలన, చదివినందున మన మేధస్సుపై పడినవే! ఈశ్వరుడు నిర్మించిన ఈ సమస్త ప్రపంచం ఏమిటి? రేడియేషన్, సంస్కారాలు, విచారాలు, ఈశ్వరుని రూపం ఏమిటి? మాయ, సంస్కారం, ఈశ్వరుడు ఏమిటి? ఈ ప్రపంచంలో ఉన్న సమస్తలీలలు అనగా సంకల్ప ప్రపంచం, అంతరంలోని ప్రకాశం, ఈ సూక్ష్మ స్థూల ప్రకృతిని తయారుచేసేది. మొత్తం ఈశ్వరుని రూపమే. సూక్ష్మ స్థూల ప్రకృతిని రూపొందించే నీలోని ప్రకాశం సమస్తం ఈశ్వరుని రూపమే! నేల, నీరు, ఆకాశం, వనస్పతి, సూర్యుడు, చంద్రుడు, తారాగణం ఇవన్నీ ఈశ్వరుని రూపాలే. దాతా దయాల్ మహర్షి శివ్ రాసిన శబ్దం ఉంది.

*జహాఁ ఆంఖ్ ఖోలీ వహీఁ తుఝ్‌కో పాయా ।*
*కహీఁ జ్యోతి థా తూ కహీఁ థా తూ ఛాయా ॥1॥*

*కమల్ హై కమల్‌కా బనా రూప్ తుఝ్ సే ।*
*హువా భౌఁరా అవుర్ బాస్ తూ లేనే ఆయా ॥2॥*

*పవన్ హై ఆకాశ్ అగ్ మిట్టీ హై పానీ ।*
*తూ సబ కుఛ్ హై అవుర్ సబ్ మె రహతా హై ఛాయా ॥3॥*

*కహీఁ హో కె ప్రకట్ దియా సబకో దర్శన్ ।*
*కహీఁ ఛుప్ గయా ఛుప్‌కె ఛబీ కో ఛుపాయా ॥4॥*

*ఛుపా ఆగ్ కే రూప్ చక్మక్ మే బైఠా ।*
*హరీ మెహందీ మే లాలీ కా రంగ్ లాయా ॥5॥*

*జిధర్ దేఖతాహూం తుఝే దేఖతా హూం ।*
*మేరీ దృష్టి మే ఆప్ తూ బ్రహ్మ మాయా ॥6॥*

*దయా రాధాస్వామీ కీ ముఝ్ పర్ హుయీ అబ్ ।*
*పరమ సంత్ అవతార్ ధర్ కర్ చితాయా ॥7॥*

ఈ సమస్త త్రిగుణాత్మక జగత్తు ఈశ్వరుని రూపమే! నాకు ఈశ్వరుని రూపం తెలిసిపోయింది. కానీ ఇది పరివర్తన శీలమైనది. అనగా మార్పుచెందే స్వభావం కలది. ఈ రూపం గురించి తెలుసుకున్న తర్వాత నాకు శాంతి లభించిందా? ప్రతి వస్తువూ ఈశ్వరుని రూపమేననే జ్ఞానం కలిగాకైనా నాకు శాంతి లభించిందా? నేనేకాదు ప్రతి మనిషీ తనకు శాంతి లభించిందా అని ఆలోచించుకోవాలి. ఈశ్వరుని రూపంగా భావించి తన సురత్‌ను నిలబెడితే ప్రతివస్తువూ ఈశ్వరుని రూపమేనని అతడు తన సురత్‌ను నిలిపితే ఆ వస్తువు మారిపోతుంది. కనుక శాంతి లభించదు. ఏ స్థానంపై శాంతి లభిస్తుందని మీరు అడగవచ్చు. ఆస్థానం పేరే నాల్గవపదం. ఈశ్వరుని భక్తి వలన శాంతి లభించదనేది రుజువైంది. ఎందుకంటే స్థూల, సూక్ష్మ పదార్థాల, కారణ ప్రకృతి సమస్త ఆటల లీలలపేరు ఈశ్వరుడు. ఈశ్వరుని భక్తి వలన ఆనందం రిద్ధి, సిద్ధి, సహాయం శక్తి లభించగలుగుతాయి. కానీ పరమశాంతి, నిర్వాణ–మోక్షములు లభించజాలవు.

బాహ్యగురువు ఈశ్వరుని దర్శనం కూడా చేయిస్తాడు. ఈశ్వరుని దర్శనం నాకు చేయించినవారు నా సత్సంగీయులే. దాతాదయాల్ నాకు వివరించినప్పుడు నేను అర్థం చేసుకోలేకపోయేవాణ్ణి. అప్పుడాయన 'నాకు బోధించేందుకు ఓ కొత్త మార్గం ఎన్నుకున్నాడు. ఆ ఉపాయం సఫలమైంది. ఆయన దయకు కృతజ్ఞుణ్ణి. ఇప్పుడు దర్శనమైంది. కానీ ఈశ్వరుని దర్శనం వలన శాంతి లభించలేదు. ఎందుకంటే సమస్త సృష్టి మార్పు చెందేటటువంటిదే. పరివర్తనశీలమైనదే! ఈశ్వరుని రూపం చూపించబడింది. స్థూల, సూక్ష్మ, కారణ ప్రకృతి. స్థూల ప్రకృతి నీకు తెలిసిందే. ధన సంపదలు, దేహం, పుత్ర, కళత్రం వంటివి స్థూల ప్రకృతి. సంకల్ప వికల్పాలు, గౌరవం, మర్యాద, ఉపకారం, చెడు విచారాలు వంటివి సూక్ష్మ ప్రకృతి అనవచ్చు. ప్రకాశం కారణ ప్రకృతి. ఇతర పదాలలో చెప్పాలంటే హిరణ్యగర్భ, అవ్యాకృత,

*తిన్ సే అగమ్ పురుష ప్రగటాయే । అగమ్ లోక్ మే ఆసన్ లాయే ॥*
*అలఖ పురుష్ కా హువా ఉజాలా ।అలఖ లోక ఉన్ జీవ్ కో దాలా ॥*
*ఫిర్ సత్‌నామ్ పర్‌సా సత్ సోయీా । సత్ సత్ రచనా జహాఁ హోయీా ॥*

ఇక్కడ స్వామీజీ సత్యాన్ని వర్ణించాడు. నాకీ వాణి పట్ల విశ్వాసం ఎలా కలిగింది? కమాల్‌పుర్‌కు చెందిన మహిళ, కృషక్, ఇంకా ఇతర సత్సంగీయులు నా ప్రకాశమయరూపం వారి అంతరంలో ప్రగటమైందనీ, వారి సురత్‌ను ఉన్నత శ్రేణులలోకి తీసుకువెళ్ళిందనీ చెప్పారు. కానీ వారికి అలా దర్శనం ఇచ్చింది నేను కాదు. ఆ స్థితిని పొందడానికి ఏ రూపమూ ఉండదు. ఈ రూపాలను వదిలినప్పుడు ఆ తరువాత ఇక కేవలం శబ్దమే ఉంటుంది. అదే నామం. నా సురత్ శబ్ద రూపమవుతూ ఆ శబ్దమేచే తన లోకంలోకి వెళ్ళిపోతుంది. ఆ చేతనత్వ స్థితి ఉన్నంతసేపు నేను దానిని సత్‌పదం అంటాను. అన్వేషణ చేస్తూ ఆ చేతనత్వంలో లయమైనప్పుడు ఆ లయమయ్యే శబ్దంలో ప్రవేశమయ్యే, ఆకర్షణ లయమైన వేళలో, చేతనత్వపు స్థితిలో ధ్యానంలో తనను తాను మరిచినప్పుడు, తనలో తాను నిమగ్నమైన పరిస్థితుల పేరు అలఖ్, అగమములు. అక్కడికి వెళ్ళినప్పుడు నా వ్యక్తిత్వపు చేతనత సమాప్తమవుతుంది. అంశం పూర్ణంలో కలవటం అనీ, బిందువు సింధువులో కలిసిపోవటం అనీ, నీటి బుడగ చిట్లి నీరవటమనీ ఆ స్థితిని అంటారు. ఈ స్థితి వచ్చినప్పుడు అస్తిత్వం అజరం, అమరం కనుక దానిలో ఏ పరివర్తనం కలగదు. కనుక అసలైన సర్వాధారసర్వేశ్వరుడు ఆధారమై ఉన్నాడు. ఆయన అజర, అమర, అవినాశి. వినాశనం చెందే అవకాశమే లేదు. ఈశ్వర, పరమేశ్వర, సోహంగ్ లేదా కారణ, సూక్ష్మ, స్థూలముల లీల ఆట అంతా ఉత్పత్తి, ప్రళయముల నియమములో అంతర్గతమై ఉన్నాయి.

*ఫిర్ సత్ నామ్ పురుష సత్ సోయీా!*
*సత్ సత్ రచనా జహాఁపర్ హోయీా ॥*
*సత్‌లోక్ వహ ధామ్ సుహేలా ।*
*హంస కరే జహాఁ అచరజ కేలా ॥*

నేను అక్కడికి చేరితే అక్కడి ఆనందం అనుభవిస్తాను. నీవు చేరుకో. నీకు లభిస్తుంది ఈ స్థితిలో హంసలు లేక ఈ మార్గంలో నడిచే వారున్నారో అందరూ ఈ స్థితిలో పరమానందాన్ని ప్రాప్తించుకుంటారు. ఇందులో పరివర్తనశీల–మార్పు చెందే

విరాట్‌లు. సురత్‌ను ప్రకృతికి సంబంధించిన వస్తువులతో జోడించు. ఎందుకంటే ఇది మార్పు చెందేది పరివర్తనశీలమైనది. నీ సురత్ ఇక్కడినుండి తన అనుభవంతో లేక ఈ ప్రకృతి పరివర్తనలోనో అక్కడి నుండి తొలగుతుంది. కనుక ఈశ్వరుని సృష్టిలో - ఆయన సృష్టిని ప్రేమించేవారికి, లేక ఆయనను పూజించేవారికి స్థిరమైన శాంతి, స్థిరమైన సుఖం లేదా అమరపదం ఎప్పటికీ లభించజాలవు. స్వామీజీ అంటారు.

***అబ్ ఉత్పత్తి వర్ణన్ కరూఁ, జస్ సంతన్ మన్ మాహీఁ ।***
***పుని పర్‌లయ్ భీ కహత్ హూఁ, తాతే భరమ్ నసాహీఁ ॥***

మార్పు చెందే స్వభావంగల పరివర్తనశీల జగత్తు ఉత్పన్నమవుతుంది, నశిస్తుంది అని స్వామీజీ రుజువు చూపారు. ఈశ్వరుడు కూడా రూపొందుతాడు. విచ్ఛిన్నమవుతాడు. శాస్త్రాలుకూడా ప్రళయాన్ని అంగీకరిస్తాయి. కేవలం రాధాస్వామి మతమే అంగీకరిస్తుందని కాదు. ఈశ్వరుని భక్తి చేసేవారంతా ఈ రహస్యం తెలిసినవారుకాదు. భావుకులు ఈశ్వర భక్తి పరిణామాలను చూడరు. (ఆనందం వరకు లేదా రిద్ధి, సిద్ధి శక్తివరకే పరిమితమైతే అది వేరే విషయం) తమ స్థితి, ఆచరణల అనుభవం చేసుకోరు. కనుక గురుమహిమ ఈశ్వరభక్తికంటే ఎక్కువ. ఎందుకంటే ఈశ్వరభక్తి వలన దృఢమైన శాంతి లేదా స్థిరమైన సుఖం ప్రాప్తించుకోలేం. సంప్రదాయవాదులు కఠోరులు, పక్షపాతులు ఈ సత్యాన్ని తమ అజ్ఞానం, మంకుపట్టుకారణంగా వినడానికి సిద్ధంగాలేరు. కనుక సంతులు పబ్లిక్ ప్లాట్‌ఫారం పైకిరారు. ఎందుకంటే కొంత వారి అజ్ఞానం కారణంగా, మరికొంత పక్షపాతాలకారణంగా సామాన్యుల బుద్ధులు ఇందుకు యోగ్యంగా లేవు. సద్గుర్‌వక్త్-సమయపు సద్గురువు హోదాలో వర్ణనాశైలిని మార్చాను. ఈ వర్ణన శైలివలన లోకుల పక్షపాతం దూరం కావాలి. వారికి సత్యమైన మార్గం లభించాలి. మానవజాతి ఏ ధార్మిక మత ఉన్మత్తత కారణంగా వేర్వేరయ్యిందో దానిలో ఏకత్వం రావాలి. శిక్షణ బోధనను మార్చడానికి గల నాఉద్దేశ్యం ఇది. "ఫకీర్ శరీరాన్ని వదలడానికి ముందే శిక్షణ-బోధనను మార్చు. ఎందుకంటే కాలం, మారిపోతుంది. ప్రపంచం పథభ్రష్టం కాకూడదు" అని దాతాదయాల్ ఆజ్ఞ ఇచ్చాడు.

***సబ్ కీ ఆది కహూఁ అబ్ స్వామీ ।***
***అకహ అగాధ్ అపార్ అనామీ ॥***

ఆట, లీల జరగదు. శరీరం విడిచాక ఎక్కడికి వెళ్తానో నాకు తెలియదు. ప్రస్తుతం కలిగిన అనుభవ, అనుభూతులు శరీరంలో ఉండగానే జరిగాయి. శరీరం త్యజించాక ఏదైనా మరో సత్‌లోకం ఉందేమో, ఉంటే అందులో హంసలు ఉంటాయో లేదో అనే వివరాలను లోకానికి చెప్పిపోవాలని నాకెంతగానో కోరిక ఉంది. అంచనాతో నమ్ముతాను. ఆ దేశం ఉంది. దానినుండే మన సురత్‌లు ఇక్కడికి వచ్చాయి. ఇదికూడా నా శరీరం ఉన్నందుకు నమ్ముతాను. ఇది ఏ తత్వాలలో ఏర్పడిందో ఆ తత్వాలు బయటి నుండి ఈశ్వరుని సృష్టి నుండి ప్రాకృతిక నియమానుసారం నా శరీరంలోకి వచ్చి నా శరీరాన్ని నిర్మిస్తాయి.

నా మనసు చెలరేపే ఊహలు, ఆలోచనా విచారాలు, భావాలు కూడా బయటి నుండి విని, తాకి, చూసి అంతరంలో ప్రగటమవుతాయి. కమాల్‌పుర్ నివాసి మహిళ లోపల బాబా జయమల్‌సింగ్, బాబా సావన్ సింగ్, లేదా బాబా చరణసింగ్‌లు సాక్షాత్కరించినట్లే నేను కూడా ఆమె అంతరంలో ప్రగటమయ్యాను. ఆమె లోపల ఏర్పడిన రూపం – ఆమె రూపొందించుకున్న రూపం బాహ్య సంస్కారాలతోనే ఏర్పడింది. ఇదే విధంగా నా అంతరంలో నా ప్రకాశరూప ఆత్మ ఉంది. ఇదికూడా పరమాత్మ అయిన హిరణ్య గర్భం నుండే వచ్చింది. ఈ విధంగా అంగీకరించడానికి వివశుడనవుతాను. నా సురత్ కూడా ఏదో ఓ దేశం నుండి వచ్చింది. ఆ దేశాన్ని సత్‌లోకం అంటారు'. మనం సత్‌లోకంనుండి వచ్చామని ఈ అంచనా వలన విశ్వసించవలసి వస్తుంది. పూర్తిగా రుజువు కావాలంటే శరీరం వదిలి పోయాక నేను సత్‌లోకానికి వెళ్ళానని చెప్పగలుగుతాను.

*ఇన్ లోకన్ కీ మహిమా భారీ ।*
*కహూఁ కహేఁ అద్భుత్ విస్తారీ ॥*

మహిమ గొప్పది. అనుభవంలోకి తెచ్చుకున్నవారు మహిమాగానం చేస్తారు. నా నోట ఎవరైనా శ్రద్ధగా వింటే బౌద్ధిక రూపంలో వారికి ఆయన మహిమ ఎలాంటిదో ఉజ్జాయింపుగా తెలియాలి. దాతాదయాల్ ఆజ్ఞానుసారం జీవులను గురుదేశానికి తీసుకువెళ్ళటం నా కర్తవ్యం. నేను తీసుకు వెళ్ళగలనా అని ఆలోచిస్తుంటాను. "ఔను" అనే జవాబిస్తాను. ఎలా? ఈ కమాల్‌పుర్‌కు చెందిన మాయీ మహాత్మా బ్రజ్‌లాల్ సత్సంగానికి వెళ్తుండేది. అక్కడ బాబా జైమల్‌సింగ్, బాబా సావన్ సింగ్, హర్‌చరన్ సింగ్‌ల పేర్లు వింటుండేది. ఆ రూపాలు ఆమె అంతరంలో ప్రగటమయ్యాయి. వారు రాలేదనేది నిజమేగానీ ఆమె వింటుండే అంశాల

దృశ్యాన్నే చూసింది. అలాగే నా సత్సంగానికి వస్తున్న మీకు సంస్కారాలు నా బోధలు వినటంవలన, తాకటం వలన, నన్ను చూడటం వలన మీ లోకి ఆత్మిక, మానసిక ధారలు వచ్చేస్తాయి. ఈ సంస్కారాలు మిమ్మల్ని నాల్గవ పదంలోకి తీసుకు వెళ్తాయా? లేదా? ఆలోచించండి. బాబా జయమల్ సింగ్, బాబా సావన్ సింగ్‌లను మహాత్మా వృజలాల్ ప్రేమించేవాడు. ఆ సంస్కారాల వలన ఈ మహిళ అంతరంలో వారి రూపాలు ప్రగటమయ్యాయి. ఆమెకు బ్యాస్ నుండి నామం లభించలేదు. నాల్గవ పదంలో, నిజరూపంలో లేక, సత్, అలఖ, అగమ స్థానాల్లో ఉండే పురుషుని సత్సంగం చేస్తావో వారిలో ఆ సత్సంగం చేయించేవారిలో ఉన్న శాంతి స్థితి నిర్భయత, ఉదారతల నుండి నీవు వంచితుడవు కాలేవు. కానీ షరతేమిటంటే నీలో ఆయనది లేక ఆ స్థితిదీ కోరిక ఉండాలి. కోరిక లేకున్నా ఆయన సంస్కారాలు మేధస్సుపై పడతాయి. సమయం సందర్భం వచ్చినప్పుడు నిన్ను ఆ స్థితిదాకా చేరుస్తాయి. కానీ నియమం ఏమిటంటే ఆ సంతు గద్దె కోసం, ధన సంపదల కోసం, గౌరవమర్యాదల కోసం, పంథ గురించిన ఆలోచనలతో భావాలతో సత్సంగం చేయించనివాడై ఉండాలి. అతని హృదయంలో జీవులపట్ల సత్యమైన సహానుభూతి ఉంటే ఏ వ్యక్తి అయినా ఎవరైనా ఆ సంత్ సత్సంగానికి వెళ్ళే వారు ఆ స్థితిని ప్రాప్తించుకోకుండా ఉండజాలరు. నేను సాహసంతో చెబుతాను ఆత్మిక దృష్టిని పొందాలని నా సత్సంగాన్ని శ్రద్ధగా విన్నవారు తన ఆది స్థితిని అవశ్యం ఈ జీవనంలోనే చేరుకుంటారు. సత్యమును ఎదుట పెట్టుకునే నేను ఇలాంటి శబ్దాలు చెబుతాను. సత్సంగం చేయించే వారికి లక్ష్యం ఉంటుంది నాకు మహాత్మా బ్రజలాల్ తెలుసు. ఆయన వ్యాస్ తరపున హోషియార్‌పూర్‌లో సత్సంగం చేయించేవాడు. జనం వ్యాస్‌కువెళ్ళి నామం పొందాలని ఆయనకు సంకల్పం ఉండేది. ఆయన కోరిక ఇలా ఉంది గనుకే కమాల్‌పుర్ మహిళ అంతరంలో బాబా జయమల్ సింగ్, బాబా సావన్ సింగ్‌ల రూపాలు ప్రకటమయ్యాయి. నేను సత్సంగం చేయించే లక్ష్యం పంథలో చేర్చటం కాదు. జీవులకు పరమ శాంతి, శారీరిక సుఖం, తిండి, బట్ట, మనసుకు శాంతి అన్నీ ఇవ్వాలన్నది నా సంకల్పం, లక్ష్యమై ఉంటాయి. జీవులకు ఆరోగ్యం, మనస్సు బుద్ధుల నిర్మలత్వం, పరమశాంతి లభించాలని కోరుకుంటాను. ఎవరైనా ఈ లక్ష్యాలతో నా వెంట ఉంటారో వారికి లాభం కలిగింది.

**నోట్**:ఈ వస్తువులు అనగా నా సందేశాలు ప్రతివ్యక్తి ప్రతిచోటికి తీసుకువెళ్ళొచ్చు.ఆ మరో వ్యక్తికి నా పట్ల సత్యమైన హితం ఉండాలి. వారు స్వయంగా క్రియాత్మక ప్రవృత్తి కలవారై, ఆచరించేవారై ఉండాలి.

# ఇష్టపదం

*సుఖ్ కా ధామ్ సదా సుఖ్ జహాఁ ।*
*దుఃఖ్ కలేశ్ కా నామ్ న వహాఁ ॥*

*నయీ నయీ లీలా సదా అనంత్ ।*
*హంసకరే నిత్ పరమ ఆనంద్ ॥*

*అమీ అహార్ భోగ్ పర్‌చండ్ ।*
*బీచ్ ఖండ్ వహ ధామ్ అఖండ్ ॥*

*తహాఁ సే భఁవర్ గుఫా రచ్‌దారీ ।*
*సోహంగ్ పురుష నామ కహ భాషీ ॥*

దాతాదయాల్ (మహారాజ్‌ను చాలామంది ప్రశ్నించేవారు. ప్రపంచాన్ని ఎవరు నిర్మించారు? ఎందుకు నిర్మించారు? ఎలా నిర్మించారు? ఏ లాభంకోసం నిర్మించారు వంటి ప్రశ్నలు పరంపర విని, "ఎవరు నిర్మించారు, ఎందుకు నిర్మించారో నీవే వెదుకు", అని దాతాదయాల్ జవాబిచ్చేవాడు. నేను వెదికాను. "నాకు ఈశ్వరుడు లభించాడా?" అని నేను నా ఆత్మను ప్రశ్నిస్తూంటాను. మిత్రులారా! వెదుకుతూ వెదుకుతూ నా భక్తి మార్గంలో పయనిస్తుంటాను. ఒక స్థితి వస్తుంది. అప్పుడు అన్నీ మరిచిపోతుంటాను. ఇతర మహాపురుషులు దానిని ఏమంటారో తెలియదు. బహుశా ఉన్‌మన్ లేదా ఆశ్చర్యం అని అన్నారో లేక సర్వవ్యాపకుడన్నారో నాకు తెలియదు. కాని అది ఉంది. అది నా స్థితే. దీనిని సంతులు లేక ఇతర మహాపురుషులు తనలోని తాను అంటే ధైర్యం చాలదు. ఎందుకంటే ఏమనిషైనా లేక ఏ సురతైనా అక్కడికి చేరుకుని తాదాత్మ్యం చెందితే అందులో శక్తి ఉండాలి. ఇతరులవి కాకపోయినా తన దుఃఖాలనైనా దూరం చేసుకోగలగాలి. ఆ స్థితిలోకి వెళ్ళాక ఆ మనిషి ఎలాంటి దుఃఖాన్ని అనుభవించదు. అనుభూతి చెందదు. కానీ అతడు కిందికి వచ్చాక తన జీవనంలోని నిమ్నోన్నతాలను మార్చజాలదు. ఒకటి నా అనుభవం. మరొకటి ప్రాచీన కాలంలోని సంతుల సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఉదాహరణకు రాధాస్వామి దయాలుడు చివరి రోజుల్లో జబ్బు పడ్డాడు. పల్టూ సాహబ్ బతికి ఉండగానే కాల్చబడటం, హుజూర్ బాబాసావన్ సింహ కఠిన రోగంతో బాధపడటం, సాహబ్‌జీ మహరాజ్‌కు కలిగిన ప్రాపంచిక కష్టాలు, ఆపదలు, దాతాదయాల్‌జీ ధామ్

చిన్నాభిన్నంకావటం, స్వామి రామకృష్ణ పరమహంస కేన్సర్‌తో మృత్యువాత పడటం, బాబా మాధోప్రసాద్ సింహ ఏడు సంవత్సరాలు మంచానపడటం, శమ్స్ తవరేజ్ మౌలానా రూమ్ కొడుకు చేత హత్యకావింపబడటం, యేసుక్రీస్తు శిలువ వేయబడటం, స్వామి దయానందునికి విషం ఇవ్వబడటం, శ్రీ కృషుడు భిల్లుని ఆయుధంతో ప్రాణాలు వదలటం వంటి ఉదంతాలన్నీ నన్ను ఒక నిర్ణయానికి వచ్చేలా చేశాయి. ఎంతటి భక్తుడైనా, సంత్ అయినా, అవతార పురుషుడైనా ఈ మార్పు చెందే పరివర్తన శీలమైన ఈ జగత్తులో జరగవలసి ఉన్న దానిని ఆపజాలడు. నా అనుభవాలను చెప్పిపోతానని ప్రతిజ్ఞ చేశాను. ఈశ్వరుడు లేక భగవంతుడు లేక గురువు యొక్క ప్రేమ కేవలం సురత్‌ను ఆనందమయంగా ఉంచటం లేదా ప్రకృతి యొక్క రచనను సృష్టిని తెలుసుకుని ప్రపంచంలో ఉంటూ ఇందులో సుఖ దుఃఖాలు అనివార్యం అని, వస్తూపోతుంటాయని, ఒకరకమైన శాంతిపొందటం వరకే చేయగలుగుతుంది.

ఈ సృష్టిని నిర్మించిన వారు దీనిని తన కోరికతో నిర్మించారు. ఆ కోరిక ఏమిటి? ఉదాహరణకు సూర్యుని లోపల సూర్యుని కోరిక వేడిని ఇవ్వటం, ప్రకాశాన్ని వ్యాపింపచేయటం అయి ఉన్నట్లే ఈ ప్రపంచంలో ఉన్న ఆ మహాపురుషుడు దేహం విరాట్ అయి అవ్యాకృతం అతని మనసు, హిరణ్యగర్భమతని ఆత్మ అయి అతని అంతరంలో అతని గుణముల కర్మ స్వభావాలు లోకాలను ఇతడు రచన చేస్తూంటాడు. ఈ సృష్టి ఏ సంతుకూ, యోగేశ్వరునికి, అవతారపురుషునికి వశంలో లేదని నాకు అర్థమైంది. ఇది సృష్టి లీల. ఇది నాకు తెలుసు కానీ దానిపై అధికారం సామర్థ్యం పొందటం కష్టం.

ఈ భగవదన్వేషణలో నాకు ఏమని రుజువైంది?

***హోహీ హై వహీ, జో రామ్ రచ్ రాఖా ।***

సృష్టి నియమం కోరిక వాసన అయి ఉన్నందున మనం ఈ ప్రపంచంలో మెరుగైన, భేషైన జీవితం గడపాలనుకుంటే, ఆరోగ్యవంతులమై, సంతోషంతో, మానసిక శాంతితో ఉండాలనుకుంటే మన ధర్మం, కర్మ, ఉపాయం, ప్రయత్నం ఒక్కటే కావాలి. మనం మన వాసన–కోరికను సరైనదిగా ఉంచాలి. ఇదే వేదమార్గం 'శుభసంకల్పమస్తు'. ఈ భావన, ఆలోచనతోనే నా అన్వేషణ పరిణామంగా 'ఇన్సాన్‌బనో' 'బీ–మాన్', 'మనిషివి' కా అనే నినాదం ఇచ్చాను. నీవు ఈ పరివర్తనశీల జగత్తులో ఉంటూ పరమ సుఖం కావాలనే కోరికను కలిగి ఉంటే నీ సురత్‌ను త్రిలోకానికి పైన ఉన్న